క్లుప్తంగా

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రికి వినతి



వినతిపత్రం ఇస్తున్న అరుణ్‌కుమార్

హుజూరాబాద్: పట్టణంలో అదనపు జిల్లా కోర్టు మంజూరుకు కృషి చేయాలని కోరుతూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌కు హుజూరాబాద్ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు యతిపతి అరుణ్ కుమార్ జిల్లా కేంద్రంలో వినతి పత్రం సమర్పించారు. ఎంపీ సానుకూలంగా స్పందించి హైకోర్టు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారని తెలిపారు. కార్యక్రమంలో హుజూరాబాద్ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఎర్రోళ్ల రమేశ్, ఉపాధ్యక్షులు నూతల శ్రీనివాస్, సీనియర్ న్యాయవాది బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, సీనియర్ న్యాయవాది నల్ల భూమిరెడ్డి న్యాయవాది వంశీ కృష్ణలు ఉన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ

చొప్పదండి: రాష్ట్ర స్థాయి అన్నమాచార్య కీర్తనల పోటీల్లో పట్టణానికి చెందిన వడ్లూరి సుధాకర్ ప్రతిభ కనబరిచి మూడో స్థానంలో నిలిచి ప్రశంసా పత్రం అందుకున్నాడు. కరీంనగర్‌లో ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో సీనియర్స్ విభాగంలో ప్రతిభ కనబరచడంతో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నాడు. పది జిల్లాల నుంచి 200 మంది పాల్గొనగా తన గాత్రంతో న్యాయ నిర్ణేతలను ప్రభావితం చేసిన సుధాకర్ వారి మన్ననలు పొందాడు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

గంగాధర: జిల్లా కేంద్రంలో 22న నిర్వహించే హిందూ ఏక్తాయాత్రకు సంబంధించిన పోస్టర్‌ను మండల కేంద్రంలో బీజేపీ బుధవారం నాయకులు ఆవిష్కరించారు. ఏక్తా యాత్రలో హిందువులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు వైద రామానుజం, పెరుక శ్రావణ్‌కుమార్, పంజాల ప్రశాంత్, తూం నారాయణ, కోల అశోక్, మల్యాల విజయ్,రాజిరెడ్డి, రాజు,సర్వు శ్రీనివాస్, దాసరి అంజనేయులు, రేండ్ల శ్రీనివాస్,తాళ్ల రాజశేఖర్ పాల్గొన్నారు.

రోడ్డు కబ్జాపై చర్యలు తీసుకోవాలి



సమావేశంలో ఫోరం నాయకులు

జమ్మికుంట: శ్మశాన వాటిక రోడ్డు కబ్జా చేసి ఎంపీఆర్ గార్డెన్ ఫంక్షన్ నిర్మించాని, శ్మశాన వాటికకు రోడ్డు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయిన ఇండిపెండెంట్ అభ్యర్థుల ఫోరం డిమాండ్ చేసింది. బుధవారం నిర్వహించిన ఫోరం సమావేశంలో తీర్మానం చేశామన్నారు. కబ్జాకు పాల్పడిన వ్యక్తిపై కలెక్టర్ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, లేదంటే కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని సామాజిక కార్యకర్త సిలువేరు శ్రీకాంత్ అన్నారు. కార్యక్రమంలో ఫోరం నాయకులు కోట శ్యామ్‌కుమార్, దేవునూరి శ్రీనివాస్, దీటి సుధాకర్‌రావులు పాల్గొన్నారు.

అనర్హులను ఎంపిక చేయొద్దు

వీణవంక: ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అక్రమాలు జరుగుతున్నాయని తక్షణమే విచారణ జరపాలని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి అప్పని హరీశ్ వర్మ ఆరోపించారు. మండలంలోని రామకృష్ణాపూర్ గ్రామంలో బుధవారం మాట్లాడారు. రామకృష్ణాపూర్‌కు ప్రత్యేకాధికారిగా ఎంపీడీవో వ్యవహరిస్తున్నాడని, అధికారులు పారదర్శకంగా ఎంపిక చేయాలి కానీ నిబంధనలు తుంగలో తొక్కి అనర్హులను ఎంపిక చేశారని మండిపడ్డారు. అర్హులను ఎంపిక చేయాలని లేదంటే లబ్ధిదారులతో కలిసి ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

హమాలీలకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

వీణవంక: హమాలీలకు గుర్తింపు కార్డులు, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సీఐటీయూ హమాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు పిల్లి రవియాదవ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ఎల్బాక గ్రామంలో బుధవారం దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తోందని, కేంద్ర, రాష్ట్ర సంఘాల పిలుపు మేరకు 20న దేశ వ్యాప్తంగా నిర్వహించే సార్వత్రిక సమ్మెలో అన్నివర్గాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కుమార్, బాలయ్య, రాములు, నరసయ్య, విష్ణు, సురేశ్, తిరుపతి, సూరి తదితరులున్నారు.

పరిహారం అందేదెప్పుడో?

- రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులు
- ఏడాదిన్నర క్రితం పెగ్ మార్కింగ్ చేసిన అధికారులు



వెదిర గ్రామ సమీపంలోని వివేకానంద చౌరస్తా

రామడుగు: జగిత్యాల, కరీంనగర్, వరంగల్ జాతీయ రహదారి –563 నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం అందకపోవడంతో బాధితులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని దేశరాజ్‌పల్లి, వెదిర గ్రామాల ద్వారా వెళ్తున్న కరీంనగర్–జగిత్యాల ప్రధాన రహదారికి ఆరు నుంచి ఏడు కిలోమీటర్ల మేర భూ సేకరణ కోసం సర్వే చేశారు. అధికారులు సర్వే చేసి దాదాపుగా ఏడాదిన్నర గడుస్తున్నప్పటికీ నేటికి భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం అందలేదు. భయం భయంగా పంటలు సాగు చేసుకుంటున్నారు. పంట పొలాలకు కొలతను ఏర్పాటు చేయడంతో రహదారి పనులు ఎప్పుడు ప్రారంభిస్తారో తెలియడం లేదు. సాగు చేసిన తర్వాత పనులు ప్రారంభిస్తే పంటలు నష్టపోతామని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. మండలంలో రహదారి కొత్తపల్లి శివారులోని కాకతీయ కాలువ నుంచి వెదిర వివేకానంద చౌరస్తా ద్వారా వచ్చి వెదిర వాగు బ్రిడ్జి సమీపం వరకు అధికారులు సర్వే చేసి హద్దులను ఏర్పాటు చేశారు. బైపాస్ వెదిర శివారు వద్ద పెట్రోల్ బంకు వద్ద మళ్లీ పాత రహదారిని కలపడం జరుగుతుంది. ఈ రహదారి దాదాపు ఆరు నుంచిఏడు కిలోమీటర్ల మేర ఉండనుంది. దీనికి అధికారులు ఏడాదిన్నర క్రితం హద్దులను ఏర్పాటు చేసి పెగ్ మార్కింగ్ చేశారు.

పరిహారం అందించాలి



జాతీయ రహదారి నిర్మాణంలో నా వ్యవసాయ భూమి పోతుంది. చాలా రోజుల క్రితం అధికారులు సర్వే చేసి హద్దులను కూడా పెట్టి వెళ్లారు. కాని పరిహారం మాత్రం ఇప్పటికి రాలేదు. త్వరగా పరిహారం అందించాలని కోరుతున్నా.

– కుంట లచ్చయ్య, రైతు, వెదిర

ఎప్పుడిస్తారో తెలియదు



వ్యవసాయ బావితో పాటు మంచి పంట పండించుకునే భూమి కూడా రోడ్డు నిర్మాణంలో పోతోంది. అటు రైల్వే లైన్ కింద, ఇప్పుడు రోడ్డు నిర్మాణంలో భూమి పోతోంది. రోడ్డు కింద పోయే భూమికి పరిహారం వస్తుందని ఎదురు చూడాల్సిన పరిస్థితి వచ్చింది. అధికారులు పరిహారం ఎప్పుడు ఇస్తారో తెలియదు.

ఎడవెల్లి రవీందర్‌రెడ్డి, రైతు, వెదిర

వెదిరలో మల్లన్న పట్నాలు



రామడుగు: మండలంలోని వెదిర గ్రామంలో గుట్ట మల్లన్న పట్నాలు బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. గ్రామానికి చెందిన కుర్మ, గొల్ల కులస్తులు ఇళ్ల నుంచి మల్లన్న దేవుని పట్నాల కోసం ప్రత్యేక పూజా సామగ్రితో ఊరేగింపుతో ఆలయం వరకు తరలివెళ్లారు. ఈసందర్భంగా డోలు కళాకారుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

నేడు సీతారాముల కల్యాణం

శంకరపట్నం: మండలంలోని ముత్తారం సీతారామచంద్రస్వామి ఆలయంలో గురువారం రాత్రి స్వామివారికల్యాణం నిర్వహించనున్నామని ఆలయ అర్చకులు చిమిరాల బాలాజీచార్యులు తెలిపారు. కళ్యాణ వేడుకలకు భక్తులు హాజరు వాలని కోరారు.

ఇబ్బంది పడకుండా సేవలందించాలి



తహసీల్దార్ కార్యాలయంలో వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర: ప్రజలు ఇబ్బంది పడకుండా ప్రభుత్వ అధికారులు సేవలందించాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్, మండల పరిషత్ కార్యాలయాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కులం, ఆదాయ సర్టిఫికెట్ల జారీ, పెండింగ్ మ్యుటేషన్లు, రేషన్‌కార్డుల జారీ, భూ సమస్యల వివరాలను తహసీల్దార్ అనుపమరావును అడిగి తెలుసుకున్నారు. నెలరోజుల్లో విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న దృష్ట్యా విద్యార్థులు ఇబ్బంది పడకుండా సర్టిఫికెట్లు జారీ చేయాలని సూచించారు. ప్రజాపాలనలో వచ్చిన రేషన్‌కార్డు దరఖాస్తులు పరిశీలించి అర్హులకు మంజూరు చేయాలనిన్నారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం తనిఖీలో కార్యాలయం శిథిలావస్థకు చేరిందని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా భవన నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. మండలపరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తులు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు, లబ్ధిదారుల ఎంపిక వివరాలు తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక తెస్తున్న ట్రాక్టర్లను పోలీసులు పట్టుకుంటున్నారని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే వెంట శ్రీనివాస్‌రెడ్డి,వేముల బాస్కర్,పురమల్ల మనోహర్, ముత్యం శంకర్, వొడ్నాల యగ్నేష్,వేముల అంజి, నగేష్,దాతు అంజి, సంపత్, కార్తిక్‌రెడ్డి తదితరులున్నారు.

జంగపల్లి సీపీఐ కార్యవర్గం



నూతన కార్యవర్గ సభ్యులు

గన్నేరువరం: సీపీఐ జంగపల్లి గ్రామ కార్యవర్గ సమావేశం బుధవారం నిర్వహించారు. సమావేశంలో ఆ పార్టీ మండల నాయకులు పిప్పల కనుకయ్య హాజరయ్యారు. అనంతరం గ్రామ కమిటీ ఎన్నుకున్నారు. గ్రామ కార్యదర్శిగా కోతి సంపత్, సహాయ కార్యదర్శిగా అందె రాజయ్య, కోశాధికారిగా కోతి లక్ష్మన్ నియమితులయ్యారు. సమావేశంలో కోతి మహేష్, కర్రె చంద్రారెడ్డి, అనవేణి సంపత్, కోతి మల్లయ్య, శంకర్, బొజ్జ రాజయ్య, శ్రీనివాస్, వరుకోలు నర్సయ్య, పేరోజ్ సుమన్, హనుమండ్ల చంద్రయ్య, అలువాల జగన్, తదితరులు పాల్గొన్నారు.

16 దరఖాస్తులు

మానకొండూర్: కాంగ్రెస్ పార్టీ మానకొండూర్ మండల అధ్యక్ష పదవికి 16 మంది నేతలు దరఖాస్తులు చేసుకున్నారు. మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో అసెంబ్లీ ఇన్‌చార్జీలు నమిండ్ల శ్రీనివాస్, రఘోత్తమరెడ్డి దరఖాస్తులు స్వీకరించారు. ఈనెల పదిలోపు దరఖాస్తులు స్వీకరించనున్నామని, 20వ తేదీ వరకూ పరిశీలన అనంతరం అధ్యక్షుడు ఎవరో తేల్చనున్నారు.

మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా తిరుపతి



నూతన కార్యవర్గ సభ్యులు

రామడుగు: మున్నూరుకాపు రామడుగు మండల సంఘం సభ్యుల సమావేశం బుధవారం మండలంలోని షానగర్‌లో జరిగింది. సమావేశానికి హాజరైన సభ్యులు సంఘం అధ్యక్షుడిగా వెలిచాల గ్రామానికి చెందిన పూదరి తిరుపతి, ప్రధానకార్యదర్శిగా సైండ్ల నర్సింగం (షానగర్), ఉపాధ్యక్షులుగా ఉప్పు రాంకిషన్, జంగిలి రాజమౌళితో పాటు కార్యవర్గ సభ్యులను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

దేవంపల్లిలో గ్రామసభ

మానకొండూర్: మండలంలోని దేవంపల్లి గ్రామంలో బుధవారం గ్రామసభ జరిగింది. గ్రామ శివారులోని పాల చెరువులో కొందరు అనుమతి లేకుండా మట్టి తీసుకెళ్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామసభ నిర్వహించకుండా మట్టి ఏ విధంగా తరలిస్తున్నారని అధికారులను ప్రశ్నించారు. దేవంపల్లికి మంజూరైన విద్యుత్ సబ్‌స్టేషన్ ఇప్పటికే వెనక్కి వెళ్లిందని గ్రామస్తులు మండిపడ్డారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాడి చర్ల కొమరయ్య కార్యదర్శి సుష్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి



విద్యార్థినికి అవగాహన కల్పిస్తున్న అధ్యాపకులు

జమ్మికుంట: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో చేరాలని ప్రిన్సిపల్ డా.బి.రమేశ్ కోరారు. బుధవారం కళాశాల అధ్యాపక బృందం జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక, హుజూరాబాద్ మండలాలలోని పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించింది. కళాశాలలో అనుభవం గల అధ్యాపకులు, విద్యార్థులకు వేర్వేరు హాస్టల్ వసతి, డే స్కాలర్స్ మధ్యాహ్నభోజన వసతితోపాటు అన్ని రకాల సౌకర్యాలున్నాయన్నారు. దోస్త్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశామని, అడ్మిషన్, ఇతర వివరాలకు కళాశాలను సంప్రదించాలని సూచించారు.

ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన



మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి

ఇల్లందకుంట: మండలంలోని బూజునూర్ గ్రామంలోని రైతువేదికలో మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఆయిల్‌పామ్ సాగుపై బుధవారం రైతులకు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ నమోదుప్రక్రియ ప్రారంభించడం జరిగిందని, రైతు ఆధార్‌కార్డు తీసుకొని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి పేరు నమోదు చేసుకోవాలన్నారు. పామాయిల్, ఇతర ఉద్యాన పంటలకు సంబంధించి సబ్సిడీలను డివిజన్ ఉద్యాన అధికారి మంజువాణి రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఏవో సూర్యనారాయణ, విస్తరణ అధికారి రాకేష్, లోహియా ఎడబుల్ ఆయిల్ కంపెనీ అధికారి పాల్గొన్నారు.

కృత్రిమకాలు అందజేత

జమ్మికుంట: మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ మ్యాకమల్ల మొగిలి ప్రమాదవశాత్తు కుడికాలు కోల్పోయాడు. ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్‌ను సంప్రదించగా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరికిపండ్ల నరహరి (మధ్యప్రదేశ్ ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ) ఐఏఎస్ చొరవతో భగవాన్ మహవీర్ ట్రస్ట్ హైదరాబాద్ సౌజన్యంతో సుమారు రూ.30 వేల విలువ గల జైపూర్‌ఫుట్(కృత్రిమ కాలు)ను మొగిలికి అందించారు. గుణసాగర్ మాట్లాడుతూ పదేళ్లుగా ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పరికిపండ్ల నరహరి ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాలో విద్య, వైద్యం, ఉపాధి కార్యక్రమాలతో పాటు ఇతర సేవా కార్యక్రమాలు చేస్తున్నమన్నారు. సహాయం కోసం 9652110751 నంబర్ సంప్రదించాలన్నారు. మొగిలి కుటుంబ సభ్యులు ఆలయ ఫౌండేషన్ నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బ్రహ్మంగారి ఆరాదనోత్సవాలు



శంకరపట్నం: మండలంలోని కేశవపట్నంలో విశ్వబ్రాహ్మణలు బుధవారం బ్రహ్మంగారి ఆరాదనోత్సవాలు నిర్వహించారు. మండల అధ్యక్షుడు సదానందం, కృష్ణ, రవీంద్రాచారి, ప్రసాద్, రమేశ్, సంతోష్, రామచంద్రం, వీరాచారి, శంకర్, భద్రయ్య, వెంకటేశ్వర్లు, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి: పట్టణంలోని హరిహర క్షేత్రంలో బుధవారం వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం సభ్యులు, కర్ర, ఇనుము పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు పాల్గొన్నారు.

చెక్కులు అందజేత

సైదాపూర్: మండలంలోని పలు గ్రామాల్లో సైదాపూర్ పురుషుల పొదుపు సమితి అధ్యక్షుడు పైడిపల్లి రవీందర్ బుధవారం మృతుల కుటుంబాలకు మంజూరైన బీమా చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాధవరెడ్డి,రాజిరెడ్డి, సమితి ఘణకులు వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

గంగాధర: రామడుగు మండలంలోని మోతె వాగు నుంచి గంగాధర మండలం కురిక్యాల గ్రామానికి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను ట్రైనీ ఎస్సై స్వాతి బుధవారం పట్టుకున్నారు. ట్రాక్టర్‌ను సీజ్ చేశామని, ఇసుక తరలింపునకు పాల్పడిన నలుగుని బైండోవర్ చేశామన్నారు. అక్రమంగా ఇసుక తరలించినా, దంపు చేసినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.

నాయకుల మధ్య రసాభాస

గన్నేరువరం: మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన ఓ పార్టీ సమావేశం రసాభాసగా మారింది. మండల అధ్యక్ష పదవి కోసం సమావేశం ఏర్పాటు చేసుకొని ఆ పదవి కోసం దరఖాస్తుల స్వీకరణ చేపట్టారు. కొత్త, పాత నాయకులు మధ్య పదవుల కోసం ఆధిపత్య పోరు నడుస్తోంది. ఈ తరుణంలో అధ్యక్ష పదవి కోసం పోటీ తీవ్రత పెరిగింది. మండల అధ్యక్షుడిగా పాత అధ్యక్షుడే కొనసాగాలని కొందరు మద్దతు తెలుపగా కొత్త వారిని నియమించాలని మరి కొందరు డిమాండ్ చేయడంతో చివరకు ఇరువర్గాల మధ్య తోపులాట జరిగినట్లు సమాచారం. ఈ పంచాయితీ పార్టీ పెద్దల వరకు చేరినట్లు తెలిసింది.



మానకొండూర్: మండలంలోని అన్నారం– ఈదులగట్టేపల్లి రోడ్డు పక్కన ముళ్లపొదలు ఏపుగా పెరిగాయి. ముళ్లకొమ్మలు రోడ్డుపైకి వస్తుండటంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ముళ్లపొదలను తొలగించాలని వాహనదారులు ప్రయాణికులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
వెంకన్న, పంచాయతీరాజ్ ఏఈ , సెల్: 9440501432

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



గంగాధర: అవగాహన కల్పిస్తున్న ట్రైనీ ఎస్సై స్వాతి



రామడుగు: వెదిరలో

గంగాధర: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ట్రైనీ ఎస్సై స్వాతి సూచించారు. మండలంలోని మధురానగర్ చౌరస్తాలో బుధవారం సాయంత్రం సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంకు వివరాలు అడిగితే చెప్పొద్దన్నారు. రైతుల ధాన్యం డబ్బులు ఖాతాల్లో జమవుతాయి. సైబర్ నేరగాళ్లు పిన్ నెంబర్ చెప్పాలని ఫోన్ చేస్తారని అటువంటి ఫోన్లకు స్పందించొద్దని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఎవరూ ఫోన్ చేసినా ఎటువంటి వివరాలు ఇవ్వొద్దన్నారు.

రామడుగు: మండలంలోని వెదిర గ్రామ బస్టాండ్ వద్ద పోలీసులు సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ నేరగాళ్లు ఫోన్ చేస్తే వివరాలు చెప్పొద్దని సూచించారు. మోసపోతే పోలీసులను సంప్రదించాలని తెలిపారు.

రైతువేదికల్లో ఫార్మర్ రిజిస్ట్రీ





శంకరపట్నం: తాడికల్‌లో ఫార్మర్ రిజిస్ట్రీ పరిశీలిస్తున్న ఏడీఏ శ్రీధర్, రామడుగులో ఏఈవో సంపత్

రామడుగు: మండలంలోని పలు రైతు వేదికల్లో వ్యవసాయశాఖ అధికారులు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో ఫార్మర్ రిజిస్ట్రీ (రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ) కార్యక్రమం చేపట్టారు. మండలంలోని ప్రతి రైతు ఆధార్ నంబర్‌తో ప్రత్యేకంగా ఫార్మర్ రిజిస్ట్రీ నిర్వహించడం జరుగుతోందని ఏఈవో సంపత్ తెలిపారు. ఆధార్‌కార్డు, ఆధార్ లింక్ మొబైల్ వెంట తీసుకురావాలన్నారు.

శంకరపట్నం: మండలంలోని తాడికల్ గ్రామపంచాయతీలో బుధవారం ఫార్మర్ రిజిస్ట్రీని ఏడీఏ శ్రీధర్ పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు అందించే పథకాల కోసం రైతులందరు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏవో వెంకటేశ్,ఏఈవో లక్ష్మీప్రసూన, రైతులున్నారు.

బీజేపీ నాయకుల పూజలు



రామడుగు: పూజలు నిర్వహిస్తున్న నాయకులు

ఇల్లందకుంట: ఉగ్రవాద స్థావరాలను ఆపరేషన్ సింధూర్ పేరుతో ధ్వంసం చేస్తున్న భారత సైన్యం విజయం సాధించాలని కోరుతూ మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో బుధవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలను గుర్తించి వాటిని నిర్మూలనకు భారత త్రివిధ దళాలకు పీఎం మోదీ పూర్తి స్వేచ్ఛనిచ్చారని ఆపరేషన సింధూర్‌తో 9 ఉగ్రవాద స్థావరాలను నేలమట్టంచేశారని, ఇప్పటికైనా పాక్ తనతీరు మార్చుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, మాజీ సర్పంచ్ సురేందర్‌రెడ్డి, జిల్లా నాయకులు ఆకుల రాజేందర్, సంపత్‌రావు, రాంబాబు, గోపాల్, దేవేందర్, రావుల విజయ్, సమ్మయ్య, సాయిరెడ్డి, దుర్గయ్య, ఇంగ్లే రమేష్, చుక్కాల్‌రెడ్డి, మురళి పాల్గొన్నారు.

రామడుగు: దేశ సైనికులకు మద్దతుగా మండలంలోని రంగసాయిపల్లి హనుమాన్ ఆలయంలో బీజేపీ నాయకులు బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కట్ట రవీందర్, మునిగంటి శ్రీనివాస్‌చారి, మండల శేఖర్, లింగంపల్లి శ్రీనివాస్, జంగ వెంకట్‌రెడ్డి, మహేష్, ప్రశాంత్ పాల్గొన్నారు.

వాసవీ కన్యకా పరమేశ్వరి జయంతి



కేశవపట్నంలో వాసవీ కన్యాక పరమేశ్వరి జయంతి

చొప్పదండి: పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో బుధవారం వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని పురస్కరించుకొని ఆర్యవైశ్య సంఘ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం గ్రామంలో వాసవీ కన్యకా పరమేశ్వరి జయంతి సందర్భంగా ఆర్యవైశ్యులు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ తనుకు ప్రభాకర్, ఓంకారం, బాబన్న, మనోహర్, సోమేశ్వర్, సత్యనారాయణ, తిరుపతి, బీజేపీ మండల అధ్యక్షుడు అనిల్, నరేందర్, వాసు తదితరులు పాల్గొన్నారు.